

సాంఘికోద్యమ రూపకాలు

సంపాదకులు

ఆచార్య సజ్జా మోహన్ రావు

ఉప సంపాదకులు

ఆచార్య కొండపల్లి సుదర్శన రాజు

Scanned with CamScanner

97. సుసుము నాగభూషణం నాటికలలో సామాజిక కాంక్ష - బి. మేరికుమారి
98. కన్యాశుల్కము - సార్వజనీనత - ఆల్తి మోహనరావు
99. చావైనా..రేవైనా... నాటిక ఒక పరిశీలన - కూరపాటి.మోహన్
100. ఆత్రేయ విశ్వశాంతి నాటకం - సాంఘికాభ్యుదయం - మొయిలి మోహనరావు
101. రైతు విజయం - సామాజిక చైతన్యం - నందేడ శివకుమార్
102. లంకెల బిందెలు నాటకం - రైతు జీవిత చిత్రణ - బి. నాగమల్లయ్య
103. సామాజిక చైతన్యం - జాషువా తెరచాటు - కణితి నాగేశ్వరరావు
104. రైతు చైతన్య నాటకం సై సై జోడెడ్లబండి - నంబూరి నాగరాజు
105. మనకల నిజమైతే నాటకం - సమసమాజ స్థాపన - పి. శివాజీ
106. అడవి దివిటీలు నాటకం - ఆదివాసీల చైతన్యం - పటాపంచుల శ్రీను
107. ఆచార్య ఆత్రేయ సాంఘికోద్యమ నాటకాలు - రాయవరపు పవన్ కుమార్
108. అల్లూరి సీతారామరాజు నాటకం విప్లవ దృక్పథం - పేకేటి శ్రీనివాసరావు
109. తప్పెవరిది? నాటకం - సాంఘిక దృక్పథం - పోల చక్రధర్
110. వాస్తవికతా వాదానికి ప్రతీకగా "నిజం" నాటకం - పులవర్తి పైడిరాజు
111. శ్రీఆముజాల నరసింహమూర్తి 'కన్నకూతురు'నాటకం-స్త్రీవాదాంశాలు-రాంభట్ల పార్వతీశ్వరశర్మ
112. పినిశెట్టి శ్రీరామమూర్తి గారి "కన్న కొడుకు"-సాంఘికోద్యమ నాటకం-రాంభట్ల వేంకటరాయశ
113. సుంకర కోటేశ్వరరావ్‌గారి వనితామేథం - సాంఘిక దృక్పథం - బి. రజని
114. ధనశాపం నాటకం - సామాజిక జీవన చిత్రణ - లోకిరెడ్డి ఉమాశిరీష
115. అత్తలూరి విజయలక్ష్మి అంతర్మథనం నాటకం - సామాజిక దృక్పథం - పేడాడ రాజేశ్వరరావు
116. కందుకూరి కౌతుక వర్ధిని -వేశ్యా వ్యవస్థ నిర్మూలనాకాంక్ష - డి. రాంప్రసాద్
117. ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తి సమత నాటకం-మత సంఘర్షణ - అనుపర్తి వెంకటేష్
118. శ్రీ సుంకర మరియు శ్రీ వాసిరెడ్డి రైతాంగ ఉద్యమ రూపకం'ముందడుగు'-పి. విజయ కుమార్
119. నరకంలో హరిశ్చంద్రుడు హేతువాద దృక్పథం సమన్వయం - యాల్ల పాలవెల్లి
120. ఆత్రేయ - పరివర్తన ప్రబోధ విధానం - పి. వెంకటగౌరిలక్ష్మి
121. పాలేరు నాటకం - సాంఘిక విప్లవం - కె. అరుణ
122. ఆత్రేయ గౌతమ బుద్ధ నాటకం - పరిశీలన - డా. డి.యం. ప్రకాశరావు
123. నార్ల వెంకటేశ్వరరావు "సీత జోస్యం" నాటకం హేతువాద దృక్పథం - బొత్స గంగాభవాని
124. తెలుగు నాటక చరిత్రలో స్వర్ణయుగం (1950-59) - వి. పూర్ణచంద్రశేఖర్‌రావు
125. ఆత్రేయ నాటకాలు - అభ్యుదయ దృక్పథం - సి. దుర్గ
126. భారత స్వాతంత్ర్యోద్యమ సంగ్రామంలో తెలుగు నాటకం-డా॥ యన్. సీతారామ కృష్ణారావు
127. వ్యవహార ధర్మబోధిని-కందుకూరి వారి సంఘసంస్కరణాభిలాష - ఎస్. సుభాషిణి
128. కన్యాశుల్క నాటకంలో ఆధునికత-మాండలికాల సమీక్ష"బాలగౌను మధు
129. కందుకూరి వీరేశలింగరా"బ్రాహ్మవివాహము ప్రహసనము"- ఈ.మారుతి దేవి

Scanned with CamScanner

తెలుగు నాటక చరిత్రలో స్వర్ణయుగం (1950-59)

వి. పూర్ణచంద్రశేఖర్‌రావు
పరిశోధక విద్యార్థి
శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయము
తిరుపతి
సెల్: 9849652183

ఆంధ్ర నాటక రంగంలో 1950-59 సం॥ల మధ్య గల కాలమును స్వర్ణయుగముగా చెప్పవచ్చు. ఈ దశాబ్దములో సుమారు 300 నాటకాలు కొత్తగా వెలువడినాయి. ఆంధ్ర నాటక రంగ ప్రాశస్త్యము దిశదిశలా విస్తరించింది. ఇన్ని నాటకాలు మరే కాలములో రాలేదన్నది వాస్తవ విషయం.

ఈ దశాబ్దిలో ఎందరో కొత్త రచయితలు వెలుగులోనికి వచ్చారు. కథా వస్తువు ఎంపికలోను, రచనా విధానంలోను, ప్రజా సమస్యలను కళాత్మకంగా ప్రతిబింబింప చేయడంలోను, కొత్త పుంతలు తొక్కి, సరికొత్త ప్రయోగాలు చేసి వైవిధ్యం గల రచనలతో కళాక్షేత్రంలో బంగారు పంటలు పండించారు.

ఈ కాలములో వచ్చిన నాటకాలలో అధిక భాగం సాంఘీక నాటకాలే అయినప్పటికీ, సంప్రదాయ పద్ధతిలో గద్య, పద్యాత్మకంగా సుమారు 50 పౌరాణిక నాటకాలు, చారిత్రక, జానపద నాటకాలు కూడా వెలువడకపోలేదు. అంతేకాకుండా ఇతర భాషల నుంచి ఆంధ్ర నాటక సాహిత్య ప్రవంతిలో వచ్చి కలిసిన అనువాద నాటకాలు అనుసరణలు కూడా ఉన్నాయి. ఈ దశాబ్దికి పూర్వం కానీ, తర్వాత కాని అనువాద నాటకాలకు ఇంత గుర్తింపు, ప్రశస్తి రాలేదనటం కూడా సత్యదూరం కాదు.

దాస్య విమోచనతో భారతదేశానికి మంచి రోజులు వస్తాయని, సగటు మనిషి జీవన విధానంలో ఎన్నో మార్పులు వస్తాయని ఇక సమస్యలు విడిపోతాయని ఆశించిన ప్రజలకు 1947 తరువాత నిరాశే మిగిలింది. బలహీనుల పై బలవంతుల దౌర్జన్యాలు, దోపిడీ సాగుతూనే ఉంది. సన్నకారు రైతుల మీద, వ్యవసాయ కూలీల మీద, గ్రామీణ ప్రాంతాలలో జరుగుతున్న అన్యాయం, నిరక్షరాస్యుల అజ్ఞానమును ఆసరా చేసుకొని వారి మీద స్వారీ చేసే భూస్వాముల, పెత్తందారుల ఆగడాలు పెచ్చు పెరిగిపోయాయి.

ఈ పరిస్థితులను చూసి హృదయం ద్రవించి ఆవేశపూరితులైన కొందరు రచయితలు ప్రజలలో చైతన్యం, ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలనే సంకల్పంతో ముందుకు వచ్చి శక్తివంతమైన నాటకాలు వ్రాశారు. ఈ దశాబ్దిలో అలాంటి నాటకాలు రచించిన వారిలో శ్రీయుతులు కణ్వశ్రీ, బోయి భీమన్న, సుంకర సత్యనారాయణ, పడాల రామారావు, సీతంరాజు, షేక్ నాజర్, పినిసెట్టి శ్రీరామమూర్తి మొ॥గు వారు ప్రముఖులు.

1. రైతు సమస్యల సంబంధిత నాటకాలు:

సన్నకారు రైతుల మీద, వ్యవసాయ కూలీల మీద గ్రామీణ ప్రాంతములలో జరుగుతున్న అన్యాయాలను వివరిస్తూ అనేక నాటకాలు వచ్చాయి.

విద్వాన్ కణ్వశ్రీ (మైసూరు చంద్రశేఖరం)గారు రచించిన "ఇదా ప్రపంచం" అనే నాటకం 1950లో వెలువడింది. ఆ రోజుల్లో ఇది సంచలనాత్మక నాటకముగా పేరు తెచ్చుకున్నది. పల్లె ప్రాంతాలలో ధనవంతులు పేద రైతులకు అప్పులిచ్చి వారిని తమ కబంధ హస్తాలలో ఇముడ్చుకొని లొంగదీసుకోవాలని యత్నించడం, తిరగబడ్డ వాడ్ని తమ కర్కశ పాదాల క్రింద అణగద్రొక్కడం ఈ నాటకంలో ఇతివృత్తం.

మనిషిని మనిషి వేటాడి చంపి తినే ఆటవిక చర్యల్ని అంతం చెయ్యడానికి మానవత్వం ఉన్న మనుషులు కార్యోన్ముఖులు కావాలి అనే విషయాన్ని బోధిస్తుంది. ఇది నెల్లూరు మాండలికంలో వ్రాసిన మొదటి నాటకం.

అలాగే కొడాలి గోపాలరావు గారు రచించిన పేద రైతు, నాటకంలో పెద్ద భూస్వాముల చేతుల్లో పేద రైతులు

Scanned with CamScanner